# 8

# అంగీకారమైన ఆరాధన

హెబ్రీయులకు వ్రాసిన గ్రంథకర్త హెచ్చరించినదేమనగా, "... ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (12:28, 29). యిక్కడ రెండు అభిప్రాయాలను గమనించవలెను.

మొదటిది, *ఆరాధన దేవునికి ఆరోపించబడింది*, గాని అక్కడ పాల్గొన్న ప్రేక్షకులకొరకు కాదు. ఒక వార్తా వ్యాస పత్రిక బోస్టన్, మసాట్యుసెట్స్‌లో జరిగిన ఆరాధన కార్యక్రమమును గూర్చి చెబుతూ, ఒక వ్యక్తి చేసిన ప్రార్థన బోస్టన్ ప్రేక్షకులకు ఎన్నడూ చేయబడని వాగ్ధాటిగల ప్రార్థన అని నివేదించింది. మెంఫిస్, టెన్నిస్సీనుండి వెలువడు వార్తా పత్రిక ఒక సంఘము యొక్క గాన బృందము యొక్క "ప్రదర్శన" ఫలానా గంటలకు ఉంటుందని ప్రకటించింది. ఆ బోధకుడు చెప్పినదేమిటంటే, ప్రేక్షకులు ఆ గాన బృందాన్ని శ్లాఘిస్తూ ఉండటాన్నిబట్టి తన ప్రసంగాన్ని అనేకమార్లు ఆలస్యం చేసుకొనవలసివచ్చింది అని. అయితే మతపరమైన విషయాలు చెబుతూ విలేఖరులు ఎంచుకున్న కొన్ని అల్పమైన పదాలవలన వారి వ్యాఖ్యాలు బహుశ అక్కడ జరుగుచున్నదానికి దూరమైనవి కాకపోవచ్చును.

పాడుటను గూర్చి కీర్తనల గ్రంథములలోనున్న ఉదాహరణలను చదువుచున్నప్పుడు నన్ను అమితంగా ఆకట్టుకొనినదేమిటంటే, పాడుట ద్వారా ఆరాధన అనే ప్రస్తావన వచ్చునప్పుడెల్లా, "యెహోవాను కీర్తించుడి" లేక "దేవుని గూర్చి పాడుడి" అని ఎంతో తరుచుగానే వచ్చు పిలిపే నన్ను ఎంతగానో ఆకర్షించింది. మనము పాడునది దేవునికే ఆరోపించబడింది, తప్ప వినుచున్న శ్రోతల కొరకు కాదు. ఆయనే సంతోషించవలసినవాడు. ఆరాధనలో పాడుట ఒక ప్రదర్శిత సంఘటన కాదు.

రెండవది, హెబ్రీయులకు 12:29లో, "ప్రీతికరమైన సేవ," అని చెప్పుటలో స్పష్టముగా సూచించునదేమనగా, *ప్రీతికరముకాని కొంత ఆరాధన* ఉన్నది అని. కొలొస్సయులకు 2:23లో "స్వేచ్ఛారాధన" గూర్చి చెప్పబడింది (KJV). RSV ఈ వచనములోని పదాలను "కాఠిన్యంతో కూడిన భక్తి మరియు ఆత్మ-భంగము మరియు క్రూరముగా శరీరమును బాధించుకొనుట" అని అనువదించింది.

## దేవునికి ఆరాధన ఎలాగు ప్రియముకానిదగును?

వ్యర్థముగా ఆరాధించుటను గూర్చి యేసు మాట్లడియున్నారు (మత్తయి 15:9). జనులు ఆయనను మాత్రమే ఆరాధించవలెనని ప్రభువు కోరుకొనుచున్నాడు. ఆయన ఆరాధనను ఏ విగ్రహముతోనైనను లేక అసత్య దైయాలతోనైనను పంచుకొననేరడు. అలాగే మనము దైవారాధనను గూర్చి లేఖనములలో చూచున్నప్పుడు - అది బాహ్యమునకు యథార్థమైన ఆరాధనగా కనిపించినప్పటికి - దేవుడు తృణీకరించాడు. హేబెలు అర్పణను ఆయన అంగీకరించినప్పటికీ, కయీను అర్పణను తృణీకరించాడు (ఆదికాండము 4:4, 5). అహరోను కుమారులైన నాదాబు మరియు అబీహులు, దేవుడు ఆజ్ఞాపించని వేరొక

అగ్నితో ఆరాధించుచుండగా కాల్చివేయబడ్డారు (లేవీయకాండము 10:1, 2). రాజైన సౌలు గిల్గాలులో యెహోవాకు బలి అర్పించవలెనని సంకల్పించగా "తిరుగుబాటు చేసితివని" (1 సమూయేలు 15:23) తెలియజేచాడు. సౌలు యెహోవా మాటను తృణీకరించగా, దేవుడు అతనిని తృణీకరించాడు.

ప్రవక్తయైన ఆమోసు అంగీకారము కాని ఆరాధనను గూర్చి, ఓ గొప్ప ఉదాహరణనను సిద్ధపరిచాడు. ఈనాడు, ఆరాధికుని వైపుననున్న యథార్థత అన్నింటిలోకెల్లా ఆవశ్యమైన విషయముగా భావించబడుతుంది. ఆమోసు ఇశ్రాయేలీయులమీద నేరము మోపింది వారు మనుష్యులకు చేయు అన్యాయమును బట్టియేగాని కపటముగా ఆరాధించుటనుబట్టి కాదు. అయిననూ, దేవుడు వారి పండుగ దినములను నీచముగా ఎంచాడు. వారు అర్పించిన బలులను అంగీకరించలేదు, మరియు వారి స్వరమండలముల నాదమును వినలేదు (ఆమోసు 5:21–23).

ఒక అర్థశతాబ్దము తరువాత, యెషయా ద్వారా దేవుడు యూదా వారి బలులు "విలువలేని అర్పణలుగా" పిలిచాడు (యెషయా 1:11–15). వారి ఉత్సవ సమాజమును ఓర్చలేదు. వారి అమావాస్య నియామక కాలములు ఆయన ఆత్మకు హేయములైనవి. అవి యెహోవాకు బాధకరముగా ఉన్నవి. ఆయన వాటిని సహింపలేక విసికియున్నాడు. వారి ప్రార్థనలను ఆయన వినలేదు. ఇప్పుడు కూడ, ఆరాధికుల వైపునున్న కపటమును గూర్చి ఒక్క మాటైనను చెప్పబడలేదు. ఆరాధన యథార్థముగా ఉండాలి, అయితే యథార్థత ఒక్కటే దాని ఆమోదమునకు పరీక్షకాదు.

చరిత్ర అంతటిలో, జనులు తర్కించినదేమనగా, ఎవరైతే దేవునికి అర్పణ అర్పించుచున్నారో, వారి కనులకు, చెవులకు యింపైనటువంటి మనోహరంగా ఉండాలని కోరుకున్నట్లుగా కనిపిస్తుంది. వారు మిక్కిలి గొప్ప దేవాలయాలను నిర్మించి, నాణ్యమైన అలంకృత గాజుతోను, శ్రేష్ఠమైన కళలతోను వాటిని శింగారించిరి. కళాఖండాలుగా ప్రస్తుతము పరిగణించబడుచున్న అనేక నైపుణ్యాలతో దేవాలయాలను అలంకరించుటకు పూనుకొనిరి. ఉత్సవ ఊరేగింపులలో కనిపించు రంగుల వస్త్రాలలోని అధికారుల ముఖవైఖరులు వికసించాయి. మానవ చెవులకు వినసొంపైన మంచి సంగీతములు ఆరాధన కొరకు వ్రాయబడ్డాయి.

మానవులు చేయు ఆరాధన ఆవశ్యంగా దేవునికి అంగీకారము కాదు అని ఆమోసు స్పష్టంచేసాడు:

> మీ పండుగ దినములను నేను అసహ్యించుకొనుచున్నాను; వాటిని నీచముగా ఎంచుచున్నాను; మీ వ్రత దినములలో కలుగు వాసనను నేను ఆఘ్రాణింపనొల్లను. నాకు దహనబలులను నైవేద్యములను మీరర్పించినను నేను వాటిని అంగీకరింపను; సమాధాన బలులుగా మీరర్పించు క్రొవ్విన పశువులను నేను చూడను. మీ పాటల ధ్వని నాయొద్దనుండి తొలగనియ్యుడి; మీ స్వరమండలముల నాదము వినుట నాకు మనస్సులేదు. నీళ్లు పారినట్లుగా న్యాయము జరుగనియ్యుడి, గొప్ప ప్రవాహమువలె నీతిని ప్రవహింపనియ్యుడి (5:21–24).

జలప్రళయము తరువాత నోవహు అర్పించిన బలియొక్క యింపైన సువాసన యెహోవా ఆఘ్రాణించినట్లుగా చెప్పబడింది (ఆదికాండము 8:20, 21). అయినప్పటికి, ఇశ్రాయేలీయులు ఆయనకు విరుద్ధముగా నడచినట్టయితే, వారి ఇంపైన సువాసనలను

అఘ్రాణింపనని ఆయన ధర్మశాస్త్రములో హెచ్చరించాడు (లేవీయకాండము 26:31). పాప పరిహారార్థ దినమున చేయు సేవలో అర్పించు ధూపమునకు ప్రత్యేకమైన స్థానమమున్నది (లేవీయకాండము 16:12, 13). క్రీస్తు బల్యర్పణ ఈ పరిమళ వాసనతో సాదృశ్యముగా ఉన్నది (ఎఫెసీయులకు 5:2).

గుడారము (తదుపరి దేవాలయము) ధూప పీఠమును కలిగియున్నది, యిక్కడ యాజకుడు ఉదయమును సాయంత్రమును ధూపము అర్పిస్తాడు. ధూపార్పణమును గూర్చి కీర్తనలు 66:15 (KJV) మరియు 141:2లో ఎంతో సానుకూలముగా ఉదహరింపబడింది. యాజకుడైన జెకర్యా ఈ సేవలలోఉండగా గాబ్రియేలు దూత అతనికి కుమారుడు కలుగునని, మనమెరిగిన బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి చెప్పుటకు ప్రత్యక్షమాయెను (లూకా 1:8–23). ధూపము పరలోక సంబంధమైనదని కూడ వివరించబడింది (ప్రకటన 5:8; 8:3, 4). ధూపము యొక్క విస్తృత ఉపయోగము మలాకీ 1:11లో ఈలాగు చెప్పబడంది: “తూర్పుదిశ మొదలుకొని పడమటి దిశవరకు అన్యజనులలో నా నామము ఘనముగా ఎంచబడును, సకల స్థలములలో ధూపమును పవిత్రమైన యర్పణమును అర్పింపబడును.” అయినను, యెహోవా, అవిధేయులు అర్పించిన ధూపద్రవ్యముల పొగను మరియు బలులను వ్యతిరేకార్థముతో “నా నాసికారంధ్రములకు పొగ” అని యెషయా ద్వారా వివరించాడు (యెషయా 65:5).

## లేఖనముల మౌనమును గూర్చిన సంగతి ఏమిటి?

కొంత కాలము క్రితము నేను పనిచేసిన సంఘము, సువార్తికునిగా ఆ సంఘములో పనిచేసే అవకాశమున్న ఒక అభ్యర్థితో ముఖాముఖిగా భేటి అయింది. ఆ వ్యక్తి సహజంగానే తగిన సామర్థ్యం మరియు ప్రజాదరణ ఉన్నవాడు. అతడే ఖాయమైనవానిగా కనిపించాడు. అయినప్పటికి నేను చూచినంతవరకు, ప్రస్తుతము సంఘాన్ని వేధిస్తున్న సందేహాలను గూర్చి అతడేమి నమ్ముచున్నాడో, బోధించుచున్నాడోనని ఎవరును ప్రశ్నించలేదు. ఆ భేటి కొరకు నేను సిద్ధపర్చిన ప్రశ్నా పత్రము పంపుచుండగా ఎక్కడో పోయింది. ఒక సంఘము, దాని బోధకుడు ఏమి విశ్వసిస్తున్నాడో తెలుసుకొనలేకుండా ఉంటే అది విషాదాంతము వైపు పయనిస్తున్నట్లే. ఒక తరం వెనక్కువెళ్తే, ఒక సువార్తికుడు తాను విశ్వసిస్తున్నదానినిబట్టి సంఘపెద్దలు ఏమేమి ప్రశ్నలడుగతారో అతనికి తెలుసు. లేఖనముల మౌనమును గూర్చి ఈ బోధకుడినే నేను ప్రశ్నించాను. అతడు ఈ ప్రశ్నకు తికమక పడినట్లు కనిపించగా, నేను దానిని ట్రాఫిక్ లైటు రూపంలో విశదీకరించాను. “లేఖనముల మౌనము, ముందుకు వెళ్ళు అని సూచించు పచ్చ లైటా? లేకా ఎర్ర లైటా?” ఆ అభ్యర్థి “అది ఒక హెచ్చరిక లైటు” అని సమాధానమిచ్చాడు. అంతకు ముందే, అతడు పనిచేసినప్పటి సంఘమును గూర్చి వివరిస్తూ, లేఖనముల అధికారములేని కొన్నిపద్ధతులను చెప్పుచున్నాడు. ఆ సమాధానం తరువాత, సభలోనున్న వారియొక్క మనస్సులు తెరువబడి, యింతకూ యితను సరియైన ఎంపికా? కాదా అన్న విషయమును గూర్చి మొట్టమొదటిసారి ప్రశ్నించుకున్నారు. వెంటనే, అతను తన పేరుని యికముందు పరిగణించకుండా స్వచ్ఛందంగా విరమించుకున్నాడు.

ఒక వ్యక్తి ఆరాధనలో ఆచరింపకూడని విషయాలను తెలుపుటకు క్రొత్త నిబంధన ఒక వివరణాత్మక జాబితా కాదు. క్రైస్తవ లోకానికి మామూలుగానైతే ఆ జాబితా ఎప్పటికీ ముగింపులేనటువంటిదే. చిన్నపిల్లలపై చిలుకరించుట; ధూపము వేయుట; మతపరమైన

ఊరేగింపులు కొనసాగించుట; ప్రభువుబల్ల వద్ద నీళ్ళుగాని, Gatorade® గాని అందించుట; పోపు, పోపు చేతిక్రిందనుండు అధిపతి, పరగణాధిపతి గాని వేరే అధికారులును కలిగియుండుట మొదలగు వాటిని వద్దు అని బైబిలు చెప్పియుండలేదు. మనము తప్పనిసరిగా ఉపవాసముండవలెనని గాని, వార్షిక సభ్యత్వ రుసుము, క్రొవొత్తులు, కూటములు లేక అంత్యక్రియలు కలిగియుండవద్దు అనిగాని చెప్పియుండలేదు.

ఈ సూత్రమునకు ఓ మంచి ఉదాహరణ ఓడను గూర్చి దేవుడే యిచ్చిన వివరణ. ఇది కాదు అని ఎక్కడ చెప్పకుండానే దేవుడు నోవాహును వేరే రకమైనదిగానైనను లేక వేరే పరిమాణములోనైనను నిర్మించకుండా నిరోధించుట. దేవుడు ఆజ్ఞాపించిన ప్రకారము నోవహు చేసెను (ఆదికాండము 6:22). యిటువంటిదే గుడారము విషయంలో మోషే చేసినది సరైనది (నిర్గమకాండము 36:1; 40:16). యెహోవా హస్తము యిచ్చినట్లుగా దావీదు మందిరమును గూర్చిన ప్రణాళికలను సొలొమోనుకు అందించెను (1 దినవృత్తాంతములు 28:19).

వ్యాపార ప్రపంచమంతా మౌనము నిషిద్ధము అను సూత్రంమీద నడుస్తుంది. ఇటీవల నేను యింటర్నెట్‌లో జపాను వెళ్ళుటకు ఒక విమాన టిక్‌ట్టు ఆర్డరు యిచ్చి, క్రెడిట్ కార్డుతో చెల్లించాను. దీని గురించి ఎవరితోనైనను, నేను కూర్చునే సీటు గురించియైనను మాట్లాడవలసిన అవసరం లేదు. నేను నిర్దేశించినట్లుగానే, ఆ విమానము సంస్థవారు నాకు టికెట్టు పంపిస్తారనే నేను నమ్మవచ్చు. వారు నా మౌనమును నిరోధకమని పరిగణిస్తారని నాకు తెలుసు. వారు నాకు టికెట్టును వేరే రోజుకో, వేరే సమయానికో, లేక వేరే గమ్యస్థానానికో పంపలేరు. నేనేదైతే నిర్దేశించానో దానికి మాత్రమే తప్ప – బుట్టడు భోజనమును, భీమా అనో లేక వారందించే పుస్తకాలకో వసూలు చేయరు. నా క్రెడిట్‌కార్డు నంబరు వారి దగ్గర ఉంది కాబట్టి వసూలు చేయవచ్చు, కాని మౌనము పచ్చలైటు కాదని వారు అర్థంచేసుకున్నారు.

నేనెప్పుడైనా నా కారుని ఆయిలు మార్పించుటకు వాహనశాలకు తీసుకు వెళ్తే, క్రొత్త టైర్లను కూడ పొందలేనని తెలిసే, నమ్మకంగా అక్కడ దానిని వదిలిపెట్టాను. కొన్ని దుకాణాల వారు తాము అందించగల్గిన ప్రతి సేవలను మనకు అమ్మాలని చూస్తారు; కాని, మౌనము ఎర్రలైటు అని వారికి కూడ తెలుసు. వారు ఏది చేయాలన్నా అనుమతి పొందియుండాలి, మౌనము నిషేదించునది.

నేనొక రాత్రి ప్యారిస్‌లోని ఓ హోటలులో ఉన్నాను. మరుసటి ఉదయాన్నే నేను వెళ్ళబోతుండగా, నేను సెలవివ్వని ఉపాహారాన్ని ఒక హోటలు ఉద్యోగి నాకు తెచ్చాడు. బిల్లు చెల్లిస్తున్నప్పుడు, నేను సెలవివ్వని దాని గురించి చూపించాను కాబట్టి, ఉపాహారము కొరకు చెల్లించనవసరం రాలేదు. మౌనము నిరోధకమని క్యాషియ్యర్‌కి తెలుసు.

షాకు మార్కెట్ దళారీని కొంత మొత్తంతో షాకులను కొనుటకు లేక అమ్ముటకు కాల్ చేసినట్లయితే, నేనెంత మొత్తం చెప్పానో దానినే కొంటారు లేక అమ్ముతారు. ఆ అమ్మకము లేక కొనుగోలు ఎంత వివేకమైనదో లేక అవివేకమైనదో అనేది కాదు, వేరే లావాదేవీ ఎంత ఆకర్షణీయమైనదో అని కూడ కాదు, నేను సూచించని దేనికైనా నేను చెల్లించడంగానీ పొందడం గానీ జరుగదు. మౌనము అనుమతించునది కాదు. మౌనము నిషేధించునది.

మొదటి శతాబ్దములో, అన్యులు కూడ తప్పక సున్నతి పొందాలని ఒత్తిడి చేసే కొందరినిబట్టి, అపొస్తలులు మరియు పెద్దలు ఒక పత్రికను వ్రాసిరి. ఈ విషయమీమ్మీద, “మేమధికారమిచ్చియుండ లేదు” (అపొస్తలుల కార్యములు 15:24). వారి మౌనం ఆమోదం

కాదు; అది నిషేధం.

ఫిలిప్పు సమరయలో ఉండగా యెరూషలేమునుండి గాజాకు పోవు మార్గమున వెళ్ళుమని చెప్పబడెను, "యెరికోకు వెళ్ళవద్దు" అని అతనికి చెప్పనక్కరలేదు. తార్సువాడైన పౌలును దమస్కునకు వెళ్ళుమని చెప్పినప్పుడు "యెరూషలేముకు వెళ్ళకు" అని అతనికి చెప్పవలసిన అవసరం లేదు. యొప్పే వద్దనున్న పేతురుకూడ కొర్నేలి పంపిన మనుష్యులతో కైసరకు ఎటువంటి అనుమానము లేకుండా వెళ్ళమని చెప్పబడ్డారు, "యెరూషలేమునకు బయట ఉండు" అని అతనికి చెప్పనవసరం లేదు, మౌనము నిషేధించునది.

లేఖనములు యొక్క మౌనము హెబ్రీ పత్రికలోని చెర్చలో ఒక భాగమే. యేసు భూమిమీదనుండగా యాజకుడు కాలేదు, ఎందుకనగా యూదా గోత్రములో యాజకులను గూర్చి ధర్మశాస్త్రము ఏమియు చెప్పలేదు (హెబ్రీయులకు 7:14). అటువంటి యాజకుడు మౌనముచే నిషేధించబడ్డాడు. రచయిత కూడ క్రీస్తు యొక్క శ్రేష్ఠతను గూర్చి దేవదూతలవంటి లేదా దేవదూతలకు దగ్గరగా దేవుడు మనలను ఎన్నడూ చేయలేదన్న మాటను ఆధారము చేసుకొని వాదించాడు (హెబ్రీయులకు 1:5).

కొంతమంది "నేను క్రొత్త నిబంధనను మొదటనుండి చివరకు చదివాను గాని వాద్య సంగీతము ఆరాధనలో కలిగియుండరాదనే ఎలాంటి వచనాన్ని కనుగొనలేదు" అనే వాదనకు నచ్చచెప్పబడినట్టు కనబడతారు. ఈ వాదన యొక్క భ్రమ ఒకడు ఒకవేళ ఆరాధలోని మిగతా కార్యములకు వర్తింపచేసుకున్నప్పుడు స్పష్టమౌతుంది. క్రొత్త నిబంధనయందు ప్రభువు బల్లలో ద్రాక్షారసమునకు బదులు నీళ్ళు ఉపయోగించవచ్చని ఎలాంటి వచన భాగమైననూ కలిగియుండలేరు. ఎప్పుడైతే ప్రభువు "ద్రాక్షారసము" (మత్తయి 26:29; మార్కు 14:25; లూకా 22:18) అని చెప్పియున్నారో అప్పుడే, ద్రాక్షలనుండి వచ్చు ద్రాక్షారసము గాక వేరే ఏదైనను ఉపయోగించుట తొలగించబడింది.

పాతనిబంధనలో ధూపమువేయుట క్రమముగా వాడబడుచుండేది. ధూపపీఠము మీద ధూపము ఉదయమున, సాయంత్రమున గుడారములో, తదుపరి దేవాలయములో అర్పింపబడుతుండేది. ధూపమును గూర్చి కీర్తనలు 141:2 మరియు మలాకీ 1:11లో వివరించబడింది. ప్రకటన 8:3, 4తో కూడా ధూపమును గూర్చి వివరించబడింది. మనము అవసరమనుకుంటే సంఘ ఆరాధనలో దానిని కలిగియుండనవసరము లేదు అని చెప్పు వచన భాగాన్ని క్రొత్త నిబంధనలో ఎక్కడా నేను కనుగొనలేదు! అయినప్పటికి దానిని ఆరాధనలో ఉపయోగించుటకు దేవుడు సెలవియ్యలేదు.

మత సంబంధమైన వాద్యములు ఆరాధనలో కలిగియుండరాదని చెప్పు ఏ వచన భాగానైనా నేను క్రొత్తనిబంధనలో కనుగొనియుండలేదు. కొంతమందికి నాట్యం చేయుటలోను మరియు బహిరంగముగా కనుపరచు కార్యక్రమములయందు ఒక ప్రత్యేకమైన వరము కలిగియుంటారు. దేవునికి చేయు ఆరాధనలో ఏ వచనం నాట్య మాడుటను అడ్డుపడుతుంది? కీర్తనల గ్రంథము నాట్యమును గూర్చి మాట్లాడుతుంది (149:3; 150:4), ఈనాడు కొన్ని మతపరమైన బృందాలలో నాట్యము ఒక భాగమైపోయింది. అయిననూ, క్రైస్తవులకు దేవుడు తన్ను నాట్య ముతో ఆరాధించుటకు సెలవియ్యలేదు.

నా చిన్ననాటినుండి క్రొత్త నిబంధనను పఠిస్తూ, అధ్యయనం చేస్తున్నప్పటికీ, చిన్న పిల్లలను చిలకరించి దానిని బాప్తిస్మమని పిలిచే వచనాన్ని నేను ఎక్కడా కనుగొనలేదు. ఇది

విస్తారముగా వాడుకలోనున్నది. "చిన్న పిల్లలను నాయొద్దకు రానియ్యుడి" (మత్తయి 19:14; NLT) అని యేసు తరుచుగా చెప్పుచున్న మాటనుబట్టి, యేసు వారిని చిలకరించలేదు అని గమించవలెను. ఆయన వారిమీద తన చేతులనుంచి వారిని ఆశీర్వదించెను. బాప్తిస్మమునకు ముందు కావలసిన – విశ్వాసము మరియు మారుమనస్సు – అను విషయాలు శిశువులు కలిగియుండలేరు. శిశు బాప్తిస్మము పరిచయమవ్వక శతాబ్దాలముందే సంఘం ఉంది.

అలాగే, సంఘం యొక్క ఆరాధనలో వాద్య పరికరమును వాడుటకు క్రొత్త నిబంధన అధికారమిచ్చి యుండలేదు. దానిని వ్యతిరేకించుటకు ఇదే కారణము.

మనం పరిశీలించుచున్న ఈ రకమైన వాదన యొక్క భ్రమ ఏదనగా, క్రొత్త నిబంధనలో ఏదైతే వద్దని చెప్పబడలేదో అది అనుమతించబడినదని తలంచబడుచున్నది. అదే ఎంచుకొనునది మరియు కూర్చుకొనునది. "దేవునికేది కావాలి?" అని అది అడుగదు. "మనకేది కావాలి?" అని మాత్రమే అడుగుతుంది. మానవ దృష్టికి ఏదైనా ఒక చర్య కోరదగినదిగానుంటే, అది దేవుని దృష్టికినీ అంగీకారమగుతుందని అది వాదిస్తుంది. "నా తలంపులు మీ తలంపులవంటివి కావు, మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు" (యెషయా 55:8) అని దేవుడు విశదముగా చెప్పిననూ అది నిర్లక్ష్యపెడుతుంది. చిన్న పిల్లలను బలిస్తూ చేయు ఆరాధనలో ప్రాచీన ప్రయత్నాలను గూర్చి దేవుడు, "అలాగు చేయుటకు నేను వారికాజ్ఞాపింపలేదు, యెవరైన యిట్టి హేయక్రియలు చేయుదురన్న మాట నాకెన్నడును తోచలేదు" (యిర్మీయా 32:35; 19:5 చూడు) అని చెప్పెను.

సీనాయి దగ్గర దేవుని బయల్పాటులో నిశ్చయమైన విధంగా "నీవు ఇది చేయరాదు" అని పలికిన మాటకు నిర్దిష్టమైన నిరోధకములు ఉన్నవి, కానీ అది మానవ మనస్సుతో యుక్తిగాచేయు పాప విషయాల విస్తారమైన జాబితా కాదు. దేవుని చిత్తము కొరకు బైబిలులో వెదుకుచున్నప్పుడు మన మొదటి ప్రశ్న "మనమిది చేయరాదని ఎక్కడ ఉంది?" అనేదిగా ఉండకూడదు. మొదటి ప్రశ్న "ఆయనకిది సంతోషకరం అని దేవుడెక్కడ చెప్పుచున్నాడు?" అనేదిగా ఉండాలి.

క్రొత్త నిబంధన ఆరాధన మనుష్యులను సంతోషపరచు లక్ష్యాన్ని కలిగియుండలేదు. "అభిరుచులు వివాదములకు హేతువులు కావు" అనే సామెత రోమీయులకుంది. మానవజాతికి వేల అభిరుచులున్నాయి. నేను వివాహం చేసుకున్నప్పుడు, నా భార్య అభిరుచులు నావీ అన్నిసార్లూ ఏకీభవించుటలేదని కనుగొన్నాను. అయినప్పటికీ, శాంతి మరియు ప్రేమలలోనున్న ఆసక్తినిబట్టి, కొన్నిసార్లు ఆమె తన అభిరుచులను అస్వాదించుకొనేలాగున నేను నేర్చుకున్నాను.

మనుష్యులకేమి కావలెనో దానిని దేవుడు అంగీకరిస్తాడు అనునది ఆరాధనయొక్క లక్ష్యము అని పౌలు వివరించలేదు. దీనికంటే, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి తేవాలనేది (2 కొరింథీయులకు 10:5) మా లక్ష్యం. యేసు తన యిష్టమును నెరవేర్చుకొనుటకు లోకమునకు రాలేదు గానీ తన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే (యోహాను 6:38) వచ్చెను.

## దేవునికి ఆరాధన సంతోషకరమేలాగు అవ్వగలదు?

దేవుడొక్కడే ఆరాధనలో సంతోషపర్చబడవలసినవాడు. పౌలు తేటగానున్న తన

బోధనలలో దేవునినే తప్ప మనుష్యులను సంతోషపెట్టవలెనని ప్రయత్నించుట లేదు (1 థెస్సలొనీకయులకు 2:4). మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి యిష్టమైనవి చేయుచున్నాము గనుక మనమేమి అడిగినను అవి పొందియున్నామని యోహాను బోధించెను (1 యోహాను 3:22).

“ఆయనకు యిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును” (యోహాను 8:29) అని యేసు తన నడవడికను గూర్చి తానే వివరించెను. గెత్సేమనే తోటలో ఆయన ప్రార్థన ఏమనగా, “అయిననూ నా యిష్టము కాదు, నీ చిత్తమే సిద్ధించును గాక” (లూకా 22:42). క్రీస్తు తన్నుతాను సంతోషపరచుకొనలేదు (రోమీయులకు 15:3). పౌలు బోధ యొక్క ఉద్దేశము కూడ మనుష్యులను సంతోషపెట్టుటకు కాక దేవుని సంతోషపెట్టుటకే (1 థెస్సలొనీకయులకు 2:4); ఈ విధంగానే ఆయన థెస్సలొనీయులకు దేవుని సంతోషపరచవలెనని వేడుకొనుచున్నాడు (1 థెస్సలొనీకయులకు 4:2); కొలస్సీయులకు కూడ పూర్ణముగా ప్రభువును సంతోషపెట్టునట్లు జీవించాలని అతడు ప్రార్థించి (కొలొస్సయులకు 1:10), ఒకనినొకరు సంతోషపరచుకొనవద్దనే గురితో వ్రాసెను. తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెనని అతడు సూచించెను (రోమీయులకు 15:2).

*Euarestos* అను పదము “ప్రీతికరమైన” అని క్రొత్త నిబంధనలో తర్జుమా చేయబడినది. పౌలు రోమాలోనుండగా ఫిలిప్పీయులు పంపిన కానుకలు “మనోహరమైన సువాసనయు, దేవునికి ప్రీతికరమును ఇష్టమునైన యాగమునై యున్నవి” (ఫిలిప్పీయులకు 4:18). పిల్లలు వారి తలిదండ్రుల మాట వినుట ప్రభువును బట్టి మెచ్చుకొనదగినది (కొలొస్సయులకు 3:20) అని అన్నాడు. దాసులైనవారు అన్ని విషయములుయందు తమ యజమానులకు, ... ఎదురు మాట చెప్పక వారిని సంతోషపెట్టవలెను (తీతు 2:9, 10). అలాగే, *eudokia* అను పదము “అనుకూలమైన” అని అనువదించబడింది. హెబ్రీయులకు వ్రాసిన పత్రిక యొక్క దీవెన ఏమంటే, పాఠకుడు ఆయన దృష్టికి “అనుకూలమైనది” (హెబ్రీయులకు 13:21; KJV) ఏదైతే ఉందో, దాన్ని కలిగియుండమని దేవునికి చేయు విజ్ఞాపనగా ఉంది. దండులోనున్న సైనికుడునూ తన్ను చేర్చుకొనినవానిని తృప్తిపరచును లేక “సంతోష” (*aresko*) పరచును (2 తిమోతి 2:4). ఒకవేళ సైనికుడు తాను కోరుకున్నదే చేస్తే అది ఖచ్చితంగా జరుగదు.

ఆరాధన విషయంలో దేవుని చిత్తమును గూర్చి లేఖనములు తెలియజేయుచున్నాయి. ఒకవేళ నాతో పరిశుద్ధాత్ముడు నేరుగా ఏదైనా నేను చదువుచున్నప్పుడో, ధ్యానిస్తున్నప్పుడో, ఉపదేశిస్తున్నప్పుడో లేక బోధిస్తున్నప్పుడో, నేను అప్పటికే చదివిన దేవుని వాక్యమునకు విరుద్ధముగా చెబితే, నాకు వినికిడి సరిగా లేదన్నట్టే. ఒకవేళ ఏదైనా కలలోనికి వస్తే, నా కలలను నేను అసలు నమ్మకుండునట్లు అవి నన్ను తికమక పెట్టేవే. దేవుడు చెప్పిన “... మీ హృదయములలో పాడుచు, కీర్తించుచు ...” (ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16 చూడు) అని చెప్పినది మాత్రమే నాకు తెలుసు. ఆయన చెప్పినది, “... ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము” (హెబ్రీయులకు 13:15). ఆ మాటలు మరుగుచేయబడినవి కావు.

నా కుమారులతో వ్యవహరిస్తున్నప్పుడు, నేను నేర్చుకున్నదేమిటంటే, వారిలో ఎవరైనా ఫలానా రకమైన సైకిలు కావాలని అడిగితే, నేను దానిని కాక వేరేది తెస్తే, నా డబ్బును నేను పాడుచేసినట్టే. నేడు క్రొత్తగా పెళ్ళిచేసుకున్నప్పుడు, నా భార్య వస్త్రాలు కొనుగోలుమీద ఎక్కువ ఖర్చుపెట్టలేదు. ఒకసారి మేము వేరే ఊరు వెళ్ళినప్పుడు, తన స్నేహితులు ఆమెను షాపింగుకు తీసుకుని వెళ్ళారు. ఆమె ఒక క్రొత్త జత కొరకు ప్రయత్నించింది కానీ వారెంత బ్రతిమిలాడినా ఆమె కొనుక్కొనలేదు. వారు దాని గురించి నాకు చెప్పినప్పుడు, నేను మరలావారిని వెనక్కి పంపించి ఆ జతను ఆమె కొరకు తెప్పించాను. మేమంతా యింటిలో ఉండగా నేను ఆ ప్యాకెట్‌ను తెరుస్తుండగా, అందులో ఏముందని ఆమె నన్ను అడిగింది. నేను ఆ వస్త్రాలను బయటకు తీయగానే, ఆమె పరవశంతో ఏడ్చింది. ఒకవేళ అదేగాని ఒక గోల్ఫ్‌క్లబ్ ఆటకు సంబంధించిన పరికరమో, ఒక రంపమో లేక ఓ ఖరీదైన పుస్తకమో అయితే అన్ని కన్నీళ్ళు ఉండవు. పాడుటవలన సంతోషించవలసింది దేవుడే తప్ప ఆరాధకుడు కాదు. ఆయనకు కావలసినదేమిటో మనమేలాగు కనుగొనగలం? మనకేది ప్రీతికరమో అదే దేవునికి కూడ ప్రీతికరమని మనం ఊహిస్తున్నామా?

మరైతే, దేవునికి అంగీకారమైన మరియు ప్రీతికరమైన ఆరాధన ఏమిటి? క్రైస్తవులముగా ఉన్న మననుంచి, హృదయములలో కీర్తించి పాడుమని దేవుడు కోరుచున్నాడు. నా విద్యాపరమైన యాత్ర నన్ను అనేక రకాల మత బృందాలను కలుసుకునే అవసరం కల్పించింది. నేను వారిని నా అచ్చులోనికి ఇమడ్చలేక పోయాను, వారునూ నన్ను వారిదారిలోనికి కుమ్మరించలేక పోయారు. నేను చూచిన వీరందిలో అంకిత భావాన్ని, విద్యను, త్యాగాన్ని, నీతి గుణాలను, మరియు ఉన్నత ఆశయాలను గమనించాను. అలాగే వీరందరిలో కూడ, మనలో మనకు అపరాదములతో వెనుకబాటుతనం ఉన్నట్లు, వారునూ వారి బృందపు ఆశయాలలో వెనుకబడుచున్నారు. మనం జీవించు జీవితాల ద్వారా మనమనుసరిస్తున్న బోధనలు యితరులకు ఆకర్షనీయముగా ఉండనట్లు మనము పిలువబడియున్నాము. అయిననూ మనుష్యులు చేయునదంతా దేవుని చిత్తము యొక్క కొలతనుబట్టి కాదు. యితరులైనవారు చేయుటకు ఏమి ఎంచుకున్నారో దానిని లక్ష్యపెట్టక దేవుని చిత్తమును చేయుటకు మనము పిలువబడ్డాము. "నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము" (యెహోషువ 24:15బి) అని చెప్పుటనుబట్టి యెహోషువ లక్ష్యాన్ని చక్కగా వెల్లడిపర్చాడు.

## సంఘపు సంగీతంవలన ఎవరిని సంతోషపరచాలి?

ఆరాధనలో వాద్య సంగీతమును గురించి ముఖ్య చర్చనీయాంశమేమనగా, ఎవరిని మన ఆరాధనలో సంతోషపరచాలి అనే ప్రశ్నయై యున్నది. మానవుల అభిరుచి ప్రాముఖ్యమైనదా? లేదా దేవుని సంతోషింపచేయుటం ప్రాముఖ్యమైనదా? సంఘపు శతాబ్దాల ఉనికిలో మానవ అందపు కోరికను సంతృప్తిపరచుటకు అలా చేయబడింది. ప్రసంగీకులు రంగుల దుస్తులను ధరించుట, మరియు ఊరేగింపులు, రంగు రంగుల కళల, కథడ్రల్స్ చేసి మానవ నేత్రాలను సంతోషించినట్లుగా దేవుని నేత్రాలు సంతోషింపవు. ప్రజలు ఇష్టపడితే దేవుడుకూడ ఇష్టపడాలి అనేది తప్పుడు భావన. అసహ్యామైనదానివలన దేవుడు సంతోషపడతాడని ఎవ్వరు సూచించకూడుదు, కానీ దేవుడు చూచినట్లు మన దృష్టి ఎప్పుడు చూడదు.

అదే సమయంలో, యేసు మరియు ఆయన అపొస్తలులు దేవుని సంతోషింప చేయు

లక్ష్యాన్ని ఉంచారు. తనకు తాను సంతోషింపచేసుకొనుట యేసు ఉద్దేశము కాదు (యోహాను 5:30). పౌలు తనను పిలిచినవాని సంతోషింపచేయటానికి వెదికాడు. ప్రజలను లేదా తనను తాను సంతోషింపచేయటయే పౌలు యొక్క లక్ష్యము కాదు.

ఎక్కువగా ఇప్పుడు జరుగుతున్న ఆరాధన స్వరసమ్మేళనము లేదా రాక్ సంగీత శాల. ఉల్లాసపు కోరికను అప్పీలు చేయుటకు ప్రచారము ఉద్దేశించబడినది, "అరాధన చూసే కృత్యమా లేదా చేయునదేదో అదే ఆరాధనయా?" అని మనలను మనము ప్రశ్నించుకొనుట అవసరమైయున్నది. ఆరాధన అనేది దేవునికి అర్పించు ఆత్మ సంబంధమైన బలియై యున్నట్టయితే (అదేనని నేను ప్రేరేపించబడ్డాను) – "ఆయన నామమును ఒప్పుకొనుటయు జిహ్వాఫలము అర్పించుదుము" (హెబ్రీయులకు 13:15) – అప్పుడు అంగీకారమైన (ప్రీతికరమైన) సేవ చేయుట అనగా ఏమిటో మనము నేర్చుకోవాలి (హెబ్రీయులకు 12:28) "ప్రీతికరమైన సేవ" అనే పదాలు ప్రతీకరము కాని సేవ ఉన్నదని సూచించుచున్నది. ఆమోసు కాలంలో ఇశ్రాయేలీయులు ఇలాంటి స్థితిలోనికి పడిపోయిరి. "మీ పాటల ధ్వని నా యొద్దనుండి తొలగనియ్యుడి, మీ సర్వమండలముల నాదము వినుట నాకు మనస్సు లేదు" (ఆమోసు 5:23) అని దేవుడు ప్రజలకు చెప్పాడు.

ఇది మనలను తిరిగి ప్రశ్నిస్తుంది, "దేవునికి ప్రీతికరమైన సంగీతము మార్గమేదో అది మనము ఎలా తెలుసుకోగలం?" దేవుడు గానము మరియు జిహ్వాఫలమును గురించి మాట్లాడాడని మనకు తెలుసు, కానీ ఈ విషయానికి సంబంధించి క్రొత్త నిబంధనలో ప్రదర్శనలు లేదా వెంబడించుటను దేవుడు చెప్పాడని ఎవరు చూపించలేరు. కారణము ఏమిటి, వాద్య సంగీతములవలన దేవుడు సంతోషించాడని చెప్పుటకు హేతువు ఏమైనా ఉందా?

ఆరాధికులు నిజాయితీపరులు, యథార్థపరులు అయినట్టయితే దేవుడు సంతోషించాలి కాదా? అని ఎవరైనా వాదిస్తారా? దేవుని ఆరాధించుటలో *a cappella,* గానమును ప్రోత్సహించువారు ఈ రెండు చిన్న విషయములను అడుగుచున్నారు. ఆరాధనలో వాద్య సంగీతము ఉపయోగించాలని కోరేవారు క్రొత్త నిబంధనలో అధికారపూర్వకముగా వాద్య పరికరము యొక్క ఉపయోగమును అనుమతించుటను చూపగలరా. లేదా అధికారము ఎందుకు అవసరములేదో చూపించవలసిన వారైయుంటారు.

జాక్ పి. లేవిస్

## తరుచుగా అడుగే ప్రశ్నలు

**ప్ర:** ఆరాధనలో దేవుడు నా గానము విని అంగీకరిస్తాడని ఎలా ఖచ్చితముగా చెప్పగలను?

**జ:** దేవుడు, ఆయనకు (లోబడే) విధేయత చూపే వారి మొర విని జవాబిస్తాడు, "యెహోవా దృష్టి నీతిమంతుల మీద ఉన్నది. ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గియున్నది" (కీర్తనలు 34:15; చూడు 1 పేతురు 3:12). "భక్తిహీనులకు యెహోవా దూరస్తుడు, నీతిమంతుల ప్రార్థన ఆయన అంగీకరించును" (సామెతలు 15:29).

యేసు తాను వ్యక్తిగతముగా పరిచర్య చేయునప్పుడు, గ్రుడ్డి భిక్షకుని స్వస్థపరచెను

(యోహాను 9:6–8). మొదట, యేసు స్వస్థపరచెనని యూదులు నమ్మలేదు. అప్పుడు స్వస్థతను యేసునకు ఆరోపించలేదు. యేసు పాపియని వారు నిందించారు (యోహాను 9:24). దానికి ప్రత్యుత్తరముగా ఆ మనుష్యుడు యూదులకు ఈ విధముగా చెప్పెను,

> అందుకు ఆ మనుష్యుడు – ఆయన ఎక్కడనుండి వచ్చెనో మీరెరుగకపోవుట ఆశ్చర్యమే; అయినను ఆయన నా కన్నులు తెరచెను. దేవుడు పాపుల మనవి ఆలకించడని యెరుగుదుము; ఎవడైనను దేవభక్తుడైయుండి ఆయన చిత్తముచొప్పున జరిగించినయెడల ఆయన వాని మనవి ఆలకించును. పుట్టు గ్రుడ్డివాని కన్నులు ఎవరైన తెరచినట్టు లోకము పుట్టినప్పటినుండి వినబడలేదు. ఈయన దేవుని యొద్దనుండి వచ్చినవాడు కానియెడల ఏమియూ చేయనేరడని వారితో చెప్పెను (యోహాను 9:30–33).

స్వస్థత పొందిన మనుష్యుడు ప్రేరేపింపబడినవాడు కాడు. అయినప్పటికి, అతను యితర లేఖనములలో చెప్పిన నిజమును తెలియజేసెను. “నాకు తెలుసు” అని అతడు చెప్పలేదు. కానీ “దేవుడు పాపుల మనవి ఆలకించడని యెరుగుదుము” (31 వచనం; నొక్కి చెప్పింది నాది) అని చెప్పాడు. దేవుడు “వినడు” అని చెప్పుటలో “పాపుల మనవికి దేవుడు ప్రత్యుత్తరమియ్యడు” అని అతని అర్థము. దేవుడు అతనిని యేసు ద్వారా స్వస్థపరచెనని ప్రస్తావించడం వలన యిది విదితము. దేవుడు స్వస్థపరచునను సత్యమును యూదులు గుర్తించిరి – ఈ విషయము తెలివిగలదిగా కనబడుట వలన మాత్రమే గాక పాత నిబంధనలో కూడ బయలుపరచబడినది.

పేతురు కీర్తనలు 34:16ను ఎత్తి చూపెను మరియు దానిని క్రైస్తవ యుగమునకు అన్వయించాడు (1 పేతురు 3:12). దేవుడు నీతిమంతుల ప్రార్థన ఆలకిస్తాడు; కానీ పాపము చేయువారికి ఆయన దూరముగా ఉంటాడు. ఇదే సూత్రాన్ని ప్రార్థనలకు అన్వయించి ఆరాధనకు కూడ అన్వయించాలి. దేవుడు కొందరి ప్రార్థనలను నిరాకరించినట్టయితే, వారి ఆరాధన పాటలను కూడ ఆలకించడని మనం భావించవచ్చును.

దావీదు కీర్తనలలో ఈలాగు వ్రాసెను,

> నా హృదయములో నేను పాపము లక్ష్యము చేసినయెడల
> ప్రభువు నా మనవి వినకపోవును (66:18).

దేవుని దృష్టిలో ఒకని ప్రార్థన పాపమవ్వగలదు, మరియు దేవుని దృష్టిలో అసహ్యమవ్వగలదు:

> వాని మీద భక్తిహీనుని అధికారిగా నుంచుము అపవాది వాని కుడిప్రక్కను నిలుచును గాక. వాడు విమర్శలోనికి తేబడునప్పుడు దోషియని తీర్పునొందును గాక వాని ప్రార్థన పాపమగును గాక (109:6, 7).

సామెతలు 28:9లో, “ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము” అని చదువుతాము.

ఇశ్రాయేలీయులకు వారి పాపమువలన చెవియొగ్గనని లేదా వారి ప్రార్థనలకు సెలవియ్యను అని దేవుడు తెలియచేసెను. యెషయా ఈలాగు వ్రాసెను,

> మీరు చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా కన్నులు కప్పుకొందును. మీరు బహుగా

> ప్రార్థన చేసినను నేను వినను, మీ చేతులు రక్తముతో నిండియున్నవి (1:15).

> రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు విననేరకయుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు (59:1, 2).

యూదులు నీతి నిమిత్తము ధర్మశాస్త్రముపై నమ్మికయుంచిరి. అది వారి సొంత కార్యముల వలన నీతిమంతులగుటకు వారి ప్రయత్నములు, ధర్మశాస్త్రమును చాలా జాగ్రత్తగా ఆచరించవలెనని కూడ చేర్చబడియుండెను. యూదులను గురించి పౌలు ఈలాగు వ్రాసెను,

> వారు దేవునియందు ఆసక్తిగలవారని వారిని గూర్చి సాక్ష్యమిచుచున్నాను; అయినను వారి ఆసక్తి జ్ఞానానుసారమైనది కాదు, ఏలయనగా వారు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింపబూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు (రోమీయులకు 10:2, 3).

యేసు లేకుండ, ఎవ్వరు నీతిమంతులు కాలేరు (రోమీయులకు 3:10 చూడు). నీతికి మార్గం యేసునందలి విశ్వాసం ద్వారానే గాని ధర్మశాస్త్రం ద్వారా కాదు (రోమీయులకు 3:21, 22). దేవుని నీత మానవ వివేకము మీద లేదా మోషే ద్వారా ఇవ్వబడిన ధర్మశాస్త్రము మీద ఆధారపడి లేదు. కాని సువార్త బయలుపరచుట ద్వారా వచ్చును (రోమీయులకు 1:16, 17). "నీతి ధర్మశాస్త్రమువలనైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే" (గలతీయులకు 2:21).

తాను ధర్మశాస్త్రము వలనైన నీతిని వెంటాడలేదని పౌలు చెప్పెను (ఫిలిప్పీయులకు 3:9). ధర్మశాస్త్రము మనుష్యుని నీతిమంతులుగా చేయుటకు ఇవ్వబడియుంటే, ధర్మశాస్త్రము నీతిని నెరవేర్చియుండేది (గలతీయులకు 3:21).

ఏ ఒక్కరు స్వనీతివలన నీతిమంతులు కాలేరు గనుక యేసు ప్రతివారిని నీతిమంతులుగా చేయుటకు ఒక్క "కార్యము" చేసెను (రోమీయులకు 5:18, 19). అది సిలువ మరణము. "ఆయనయందున్నవారు," ఆయన శరీరములోనికి విశ్వాసము మరియు బాప్తిస్మము ద్వారా ప్రవేశించినవారు, యేసు "మనకొరకు పాపముగా చేయుబడెను" గనుక నీతిమంతులుగా చేయబడతారు (2 కొరింథీయులకు 5:21). యేసునందు నీతిమంతులుగా చేయబడినవారు తప్ప ఎవరూ నీతిమంతులు కారు. మనము క్రీస్తులోనికి ప్రవేశించినప్పుడు, బాప్తిస్మము మనలను ఆయనలో ఉంచుతుంది అని ప్రతి లేఖనము ప్రస్తావిస్తుంది (రోమీయులకు 6:3; గలతీయులకు 3:27).

మనము క్రీస్తులోనికి ప్రవేశించినప్పుడు, బాప్తిస్మము ఆ క్షణంలో గుర్తు చేయును కాని బాప్తిస్మమనే ప్రకియలో కేవలము బాప్తిస్మము కాక చాలా ఇమిడి ఉన్నాయి. మనము యేసును గురించి బోధింపబడినట్టయితే క్రీస్తులోనికి ప్రవేశిస్తాము (అపొస్తలులు కార్యములు 8:5, 35); యేసునందు ఆయన రక్తమునందు విశ్వాసముంచాలి (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 8:12; 18:8; రోమీయులకు 3:24, 25); మారుమనస్సు (అపొస్తలుల కార్యములు 2:38) మన జీవితాలు మార్చబడుట; మరియు యేసునందు విశ్వాసమును ఒప్పుకొనుటయును (రోమీయులకు 10:9, 10) కలిగియుండును. వీటన్నిటిని చేస్తే మనము బాప్తిస్మము పొందునప్పుడు రక్షింపబడుతాము (మార్కు 16:16; 1 పేతురు 3:21). అక్కడే

మనము క్షమింపబడతాము (అపొస్తలుల కార్యములు 2:38; కొలొస్సయులకు 2:12, 13) మరియు మన పాపములు కడిగివేయబడును (అపొస్తలుల కార్యములు 22:16).

ఒక నూతన జీవిత విధానము బాప్తిస్మమును అనుసరించవలెను, బాప్తిస్మము పొందినవారు చనిపోవాలి మరియు క్రీస్తుతో నూతన జీవము పొందిన వారైయుంటారు (రోమీయులకు 6:4; కొలొస్సయులకు 2:12, 13). దేవుని ఆజ్ఞకు ప్రత్యుత్తరమైన బాప్తిస్మము బట్టి ఆచారముకంటే లేక మత సంబంధమైన ఆచార కర్మకంటే అధికమైనదని దీని భావం. బాప్తిస్మము చల్లుట లేదా నీటిని ప్రజలమీద పోయుట కంటె ఎక్కువైనది, నీటి సమాధిలో ప్రవేశించుట, యేసు యొక్క సమాధి మరియు పునరుత్థానములను పంచుకొనుటయే బాప్తిస్మమై ఉంటుంది. అందువలన అతడు లేదా ఆమె నూతన జీవితమును యేసుతో ప్రారంభిస్తారు.

ఎవరు యేసును అనుసరించువారైయుంటారో వారు నీతిని వెంటాడవలయునని పౌలు తిమోతిని హెచ్చరించెను (1 తిమోతి 6:11; 2 తిమోతి 2:22). ఈ విధముగా క్రైస్తవులు యేసును వెంబడించువారై నీతిని కాపాడుకొంటారు (1 యోహాను 3:7). నీతిననుసరించనివాడు దేవుని వాడైయుండడు (1 యోహాను 3:10).

అవిధేయులుకాక విధేయులు మాత్రమే, యేసునందు ఉంటారు (1 యోహాను 2:3-5). దేవుని ఆజ్ఞలకు విధేయులైయుండి దేవుని యెడల మనకున్న ప్రేమను కనపరుస్తాం. ఇది నిజము. ఎందుకనగా, దేవుని ప్రేమించువారు విధేయులవుటకు ప్రేరేపించబడతారు (యోహాను 14:15, 21, 23). విధేయులైనవారు యేసు ప్రేమయందు నిలిచియుంటారు (యోహాను 15:9, 10). ఖచ్చితమైన చర్యలు మనం దేవుని ప్రేమించుచున్నామని నిజముగా నిర్ధారించనప్పటికీ మనము నిజముగా ఆయనను ప్రేమిస్తే విధేయులమవుతాము.

దేవుడు జిహ్వాఫలమును వింటాడు (హెబ్రీయులకు 13:15); కాని అంతకంటె, ఆయన హృదయపు (సంగీతము) కీర్తినను వింటాడు (యెషయా 29:13; మత్తయి 15:8; మార్కు 7:6 చూడు). నిశ్చయముగా, హెబ్రీయులకు 13:15 పెదవులతో స్తుతించుట ఆరాధనయని చెప్పుటలేదు. హృదయునుండి వచ్చి పెదవులు వ్యక్తపరచేవి నిజమైన ఆరాధన.

ఆరాధనలోని మన ప్రయత్నములను దేవుడు అంగీకరించే ముందుగా దానికి కొన్ని అవశ్యకమైన ఈ క్రిందివాటిని మనం నెరవేర్చవలెను అని యేసు కోరుతున్నాడు :

- యేసును గౌరవించి ఆయన మాట వినాలి (మత్తయి 17:5).
- మెస్సీయ్య అని యేసునందు విశ్వాసముంచాలి (యోహాను 8:24).
- పశ్చాత్తాపము ద్వారా ఆయన చిత్తమునకు మన జీవితాలను దృఢపరచుకోవాలి (మత్తయి 16:24; అపొస్తలుల కార్యములు 3:19).
- యేసు ప్రభువని నోటితో ఒప్పుకోవాలి (రోమీయులకు 10:9, 10).
- బాప్తిస్మమందు ఆయన మరణము, సమాధి, పునరుత్థానములోను పాల్పొందాలి, నూతన జీవిత విధానంను వెంబడించాలి (రోమీయులకు 6:4; కొలొస్సయులకు 2:12).
- నీతియుక్తమైన జీవితము జీవించాలి (1 పేతురు 3:12).
- దేవుని ఆత్మతో సత్యముతో ఆరాధించవలెను (యోహాను 4:23, 24).

నీతి విశ్వాసము ద్వారా వస్తుంది (రోమీయులకు 3:22), ఒక విశ్వాసము దేవునికి లోబడుటకు ప్రజలను ప్రేరేపించును (హెబ్రీయులకు 11:4–31 చూడు.) “మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయనవలన మనకు దొరుకును” (1 యోహాను 3:22). ఎవరు దేవుని మాటవింటారో మరియు ఆయన చిత్తమును చేస్తారో అలాంటి వారి మాట దేవుడు వింటాడు. మనము ఆయన మాటవింటే మరియు విధేయులమైయంటే మన ప్రార్థనలు మరియు స్తుతి కీర్తనలు ఆయన వింటాడు.

ఓవెన్ డి. ఆల్‌బ్రిచ్